క్లుప్తంగా

హోరాహోరీగా కబడ్డీ పోటీలు



మాక్లూర్: మండలంలోని మెట్టులో కొనసాగుతున్న 37వ క్రిస్మస్ ఫెస్టివల్ టోర్నమెంట్‌లో భాగంగా రెండో రోజైన గురువారం కబడ్డీ పోటీలను గురువారం నిర్వహించారు. పాస్టర్లు ఇమ్మాన్యుయల్, రూబేన్, సల్మాన్‌రాజ్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. మొత్తం 16 టీములు పాల్గొన్నాయి. చరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూజ సామగ్రి అమ్మకానికి వేలం

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కుద్వాన్‌పూర్ ఎల్లమ్మ దేవస్థానం ఆవరణలో పూజ సామగ్రి విక్రయించేందుకు ఈ నెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోవు చంద్రమౌళి తెలిపారు. 22 ఫిబ్రవరి 2024 నుంచి 21 ఫిబ్రవరి 2025 వరకు భక్తుల సౌకర్యార్థం పూజ సామాగ్రి, ఇతర సామగ్రి విక్రయానికి హక్కులు కల్పించేందుకు వేలంపాట నిర్వహిస్తామన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనదలిచిన వారు వేలం ప్రారంభానికి అరగంట ముందు డిపాజిట్‌గా రూ. 3 వేలు చెల్లించాలని, షరతులు తెలియజేస్తామన్నారు.

పరీక్షలకు సన్నద్ధం కావాలి

కమ్మర్‌పల్లి: పబ్లిక్ పరీక్షలకు పదో తరగతి విద్యార్థులు సన్నద్ధం కావాలని ఎంఈవో ఆంధ్రయ్య అన్నారు. మండలంలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు ఎంఈవో గురువారం పలు సూచనలు చేశారు. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో జిల్లా విద్యా శాఖ నిర్వహించే గ్రాండ్ టెస్టులు, ప్రీ ఫైనల్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి 70 శాతం మార్కులు సాధించాలని సూచించారు. ఉత్తమ గ్రేడ్ సాధించి ఐఐఐటీలో ప్రవేశాలు పొందాలన్నారు. ఆయనవెంట హెచ్‌ఎం చౌదారపు రాంప్రసాద్, ఉపాధ్యాయులు నర్సింగరావు, జ్ఞానేశ్వర్, రాజేందర్, కవిత తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శనహోమం

కమ్మర్‌పల్లి: అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఉప్లూర్‌లో అయ్యప్ప సేవాసమితి, వీడీసీ ఆధ్వర్యంలో గురువారం లక్ష్మీ సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అవధూత దత్త పీఠం ఆస్థాన విద్వాంసులు, చండీ ఉపాసకులు శ్రీరామశరణ్‌శర్మ నేతృత్వంలో హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గురుస్వాములు నగేశ్‌శర్మ, భువనేశ్వరయ్య, వినోద్, పవన్, తిరుపతిరెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



బాల్కొండ: భీమన్న ఆలయ నిర్మాణ పనులకు మెండోరా మండలం సావెల్‌లో సర్పంచ్ నేల్ల లావణ్య గురువారం భూమిపూజ చేశారు. ఆదివాసీ నాయక్‌పోడు సంఘ సభ్యు ఆరాధ్య దైవం భీమన్న ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయక్‌పోడు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



సాక్షి నెట్‌వర్క్: కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. సాలూర మండలం జాడిజమాల్‌పూర్‌లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో నిర్వహించి పార్టీ ఆవిర్భావ సభకు పట్టణాలు, ఆయా మండలాల నుంచి నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.





డొంకేశ్వర్ మండలం చిన్నయానంలో..



వర్ని మండలం పాట్టిగుట్ట సభలో..



మోర్తాడ్ గ్రామ పంచాయతీలో..



బాల్కొండలో పోలీసు బందోబస్తు



ముప్కాల్ మండలం కొత్తపల్లిలో..



రుద్రూర్ మండలం అంబం (ఆర్)లో..



వేల్పూర్ మండలం పడగల్ ఒడ్డెర కాలనీలో..



మాయాపూర్‌లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

ప్రజాపాలన షురూ



మాక్లూర్ మండలం అమ్రాద్‌తండాలో దరఖాస్తును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా..



నందిపేట్ మండలం బజార్‌కొత్తూర్‌లో జాయింట్ కలెక్టర్ యాదిరెడ్డి

- గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ
- పర్యవేక్షించిన ఉన్నతాధికారులు

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీల అమలుకోసం ఉద్దేశించిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. గ్రామసభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వంద కుటుంబాలకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కౌంటర్ల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. తాగు నీటి వసతి కల్పించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్లను అందుబాటులో ఉంచారు. దరఖాస్తు ఫారాలను నింపిందేకు ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మాక్లూర్, ఆర్మూర్ మండలాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను అడిషనల్ కలెక్టర్ చిత్రామిశ్రా, పంచాయతీ అధికారిణి జయసుధ, ఆర్మూర్ ఆర్డీవో వినోద్‌కుమార్, నందిపేట్ మండలం బజార్‌కొత్తూర్‌లో జాయింట్ కలెక్టర్ యాదిరెడ్డి పరిశీలించారు. మాక్లూర్ మండలం బొంకన్‌పల్లి, వేణుకిసాన్‌నగర్ తండా, అమ్రాద్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం



మహిళకు దరఖాస్తు రసీదును అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

- ప్రజలు ఆందోళన చెందొద్దు
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని, ఆందోళన చెందొద్దన్నారు. బోధన్ పట్టణంలోని 5, 26వ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. దరఖాస్తుదారులకు రసీదులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, ప్రజలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గత పాలకుల లాగా ప్రజలను విస్మరించబోమన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్, డీఈ లింగంపల్లి శివానంద్, కౌన్సిలర్ సంధ్య, తాళ్ల లతతోపాటు కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు దామోదర్‌రెడ్డి, నవీన్‌కుమార్, ఇంద్రకరణ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

పట్టణంలోని రెండో వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి ప్రారంభించి దరఖాస్తులను పరిశీలించారు. ఒకటో వార్డులో ఆర్డీవో రాజాగౌడ్ ప్రజాపాలనను ప్రారంభించారు.



ఆర్మూర్ పట్టణంలోని 19వ వార్డులో..



పోతంగల్ మండలం చేతన్‌నగర్‌లో..



రెంజల్ మండలం అంబేద్కర్‌నగర్‌లో..



కమ్మర్‌పల్లి మండలం దీసీ తండాలో..



బోధన్ మండలం పెద్దమావందిలో పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ వినీత



కోటగిరి మండలం బస్వాపూర్‌లో..



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ చౌహాన్

ప్రొటోకాల్ విస్మరించడం సరికాదు



మట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ: ప్రభుత్వం ప్రొటోకాల్‌ను విస్మరించడం సరికాదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమాల ఫ్లెక్సీల్లో ఎమ్మెల్యే ఫొటో పెట్టకపోవడం ప్రొటోకాల్ విస్మరించడమే అన్నారు. ఫొటోలు పెట్టనంత మాత్రన ప్రజల మనసుల్లో నుంచి చెరిపేయలేరన్నారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో అధికారులు పాల్గొనేవారని, ప్రస్తుతం పాల్గొనకపోవడం బాధాకరమన్నారు. భవిష్యత్‌లో అధికారులు పాల్గొనేలా చర్యలు తీసు కుంటానన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను ఆపాలని ప్రస్తుత ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను అడ్డుకోకుండా కొనసాగించాలని సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు సూచిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ క్రిస్టియన్ డెవలప్‌మెంట్ ఫోరం సభ్యులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

బోధన్‌రూరల్(బోధన్) : మండలంలోని గ్రామాలు, పట్టణంలోని ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు, సిబ్బందికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంఈవో కార్యాలయంలో ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, సిబ్బందికి సరిపడా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఏబీవీపీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వర్ని (మోస్రా) : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మోస్రా మండల నోడల్ అధికారి గిరిధర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రజలకు గురువారం ఆయన అవగాహన కల్పించారు. ఎంపీవో మహమ్మద్ రఫీ, మెడికల్ ఆఫీసర్ విజయ కుమార్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలేవి?

- మున్సిపల్ అధికారులను ప్రశ్నించిన బీజేపీ ఫ్లోర్ లీడర్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి

ఆర్మూర్: మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ కట్టడాలపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా.. వారు ఎందుకు పట్టించుకోవడం లేదని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి ప్రశ్నించారు. మామిడిపల్లిలోని అక్రమ కట్టడాన్ని ఆయన గురువారం పరిశీలించి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామిడిపల్లిలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్యాలయం రియల్ ఎస్టేట్ అడ్డాగా మారిందని ఆరోపించారు. ఈ విషయమై కలెక్టర్ కూడా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ద్యాగ ఉదయ్, పులి యుగంధర్, విజయానంద్, పీర్‌సింగ్, ఖందేశ్ ప్రశాంత్, చిన్నారెడ్డి, నగేశ్, కృష్ణ తదితరులున్నారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు



బోధన్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న హిందూ సంఘాలు



ఎడపల్లి మండలం రాణాకలాన్‌లో శోభాయాత్ర



నందిపేటలో అక్షింతలను తీసుకుంటున్న మంగిరాములు మహరాజ్, పిట్ల కృష్ణమహరాజ్

నందిపేట్/బోధన్‌టౌన్/ఎడపల్లి/ : అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతల కలశానికి గురువారం భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. ఆయా ప్రాంతాలు జైశ్రీరాం నినాదాలతో మార్మోగాయి. నందిపేట మండల కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రలో కేదారీశ్వర ఆశ్రమ మంగిరాములు మహరాజ్, మల్లారం లింగేశ్వరగుట్ట పిట్ల కృష్ణ మహరాజ్, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బజరంగ్‌దళ్, హిందూ ధార్మిక సంస్థలు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు. ఎడపల్లి మండలం రాణాకలాన్, కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్, మోర్తాడ్, రుద్రూర్ మండల కేంద్రాల్లో శోభాయాత్ర నిర్వహించారు. బోధన్‌లో హిందూ సంఘాల ప్రతినిధులు రామదాసి సురేశ్ ఆత్మారాం, కోటేశ్వర్‌రావ్, పులి సాయిలు, మాసిని వినోద్, వంగళ వేణుగోపాల్, ధర్మపురి, ముత్యాల హరికృష్ణ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899